SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 842 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 02-07-2026

## నర్సాపురం నుంచి భక్తులకు వరం



❈అరుణాచలం రైలు రెగ్యులర్.. బెంగళూరుకు మరో సర్వీస్

❈రైల్వే ప్రాజెక్టులతో నర్సాపురం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

❈ప్రజలు, భక్తుల చిరకాల కోరిక నెరవేరిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు.

ప్రజలు, భక్తుల చిరకాల కోరిక నెరవేరిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. నర్సాపురం--అరుణాచలం (తిరువణ్ణామలై) వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను పూర్తిస్థాయి రెగ్యులర్ రైలుగా మార్చి బుధవారం భీమవరం టౌన్ రైల్వే స్టేషన్‌లో లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. గత ఏడాది జూలై 9న ప్రత్యేక రైలుగా ప్రారంభమైన ఈ సర్వీస్‌కు 110 శాతం మిగతా 2లో

## 'ఇది ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటుపరం చేసే కుట్రకు నాంది'

ఏపీ రాష్ట్ర ప్రజలకు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆర్టీసీని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, ఇప్పుడు దానిని ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు.
విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ డిపోను సందర్శించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, బండి పుణ్యశీల, కాలే పుల్లారావు తదితరులు కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.



ఏపీ రాష్ట్ర ప్రజలకు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆర్టీసీని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, ఇప్పుడు దానిని ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ డిపోను సందర్శించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, బండి పుణ్యశీల, కాలే పుల్లారావు తదితరులు కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మిగతా 2లో

## గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది

★'పీ4' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రబాబు పిలుపు

★ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ సంకల్పమని వెల్లడి

★గూడురు ఫర్నిచర్ పార్క్ ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్న సీఎం

★రాష్ట్రాభివృద్ధి- తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

★రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన

★మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు

★నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లెలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

★రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు

★రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు.

**పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం**

**నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు**

**సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు**



రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... "ప్రజలు చూపిస్తున్న అభిమానంతో మిగతా 2లో

## వీటి లక్ష్యసాధన కోసం నిబంధనలను సడలిద్దాం.. సంస్కరణలు తెద్దాం



ꕤప్రభుత్వంలోని కీలక శాఖల కార్యదర్శులకు మోదీ ఉద్బోధ

ꕤఈ దిశగా చేపడుతున్నచర్యల పురోగతిపై సమీక్ష

ꕤమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఊహాగానాల వేళ భేటీపై సర్వత్రా ఆసక్తి

దేశంలో సులభతర వాణిజ్యం, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి బాటలు పరిచేలా నిబంధనల సడలింపుతోపాటు ఆ మేరకు సంస్కరణలు తీసుకురావాలని మిగతా 2లో

## ఉద్యోగాలు అడిగేవారు కాదు.. ఇచ్చేవారుగా యువత ఎదగాలి

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం యువతకు గొప్ప ఆదర్శం**

●ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' స్ఫూర్తితో 'స్వర్ణాంధ్ర-2047' నిర్మాణమన్న మంత్రి

●ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని యువతకు పిలుపు

●ఏపీని ఇన్నోవేషన్, టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ గమ్యస్థానంగా మార్చుతామని స్పష్టీకరణ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో చేపట్టిన 'వికసిత్ భారత్ 2047' స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర-2047' మిగతా 2లో

## ఎప్పటికీ అదే ఉంటుంది: 'గ్రీన్ లంగ్స్'పై పవన్ కీలక వ్యాఖ్యలు

**గ్రీన్ లంగ్స్‌లా నగర వనాలు**

●'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

●మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మన వారసత్వం అనేది కేవలం మిగతా 2లో

## అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్: శాంతికి సిద్ధం.. యుద్ధానికీ రెడీ!

●శాంతి చర్చలకు ముందే యుద్ధ నినాదం

●అణు హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

●లెబనాన్ సార్వభౌమత్వానికి ఇరాన్ డిమాండ్

●చర్చల మధ్య పెరిగిన చమురు ఎగుమతులు




ఖతార్ రాజధాని దోహా వేదికగా అమెరికాతో కీలకమైన చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అగ్రరాజ్యానికి ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తాము దౌత్యపరమైన శాంతి చర్చలకు కట్టుబడి ఉన్నామని, ఒకవేళ ఈ చర్చలు విఫలమై, మిగతా 2లో

## 'అవసరమైతే ఇరాన్‌పై మళ్లీ దాడి"

●పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లారాయని భావిస్తున్న వేళ.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రపంచం ఉలిక్కిపడే ప్రకటన చేశారు.

●దేశ భద్రతే తమకు ముఖ్యమని.. అవసరమైతే మరోసారి ఇరాన్‌పై దాడులు చేసి తీరతామని అంటున్నారాయన.



పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లారాయని భావిస్తున్న వేళ.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రపంచం ఉలిక్కిపడే ప్రకటన చేశారు. మిగతా 2లో

## రాష్ట్రస్థాయి సిబ్బందిగా.. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీఎస్ఎస్‌లు!



▸▸రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 ప్రకారం ఆరోగ్యశాఖలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి.

▸▸డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఆ పైస్థాయి వైద్యులను రాష్ట్రస్థాయి సిబ్బందిగా గుర్తించనున్నారు.

రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 ప్రకారం ఆరోగ్యశాఖలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఆ పైస్థాయి వైద్యులను రాష్ట్రస్థాయి సిబ్బందిగా గుర్తించనున్నారు. మిగతా 2లో

## బీచ్‌లను కూడా మద్యం కేంద్రాలుగా మారుస్తారా?

➤తాము మావిగన్ కు ని కట్టుబడి ఉన్నామన్న జగన్

➤బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతున్నారు

➤స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కును కాలరాస్తున్నారన్న జగన్

➤ఓటు లేకపోతే పేదలు సంక్షేమ పథకాలకు ఎలా అర్హులవుతారని ప్రశ్న

➤ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారని మండిపాటు

➤మావిగన్ కు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకి ఓటు వేస్తారని వ్యాఖ్య

➤ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మావిగన్ ను చేరుస్తామని స్పష్టీకరణ

➤రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ

➤"కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా చంద్రబాబు ప్రభుత్వం వదలడం లేదు.

**సర్' పేరుతో పెద్ద కుట్ర జరుగుతోంది**

**సామాన్య కుటుంబాలు బీచ్‌లకు ఎలా వెళ్తాయి**

**వచ్చే ఎన్నికలు 'మావిగన్ వర్సెస్ అమరావతి'.. చూసుకుందాం: జగన్**

''కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా చంద్రబాబు ప్రభుత్వం వదలడం లేదు. బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతోంది" అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర సామాజిక మిగతా 2లో



## పూటకో మాట.. ప్రజలను గందరగోళపరచడమే జగన్ పని



❖జగన్ మావిగన్ నినాదంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్

❖రాష్ట్రంపై కక్ష సాధింపు కోసమే జగన్ మావిగన్ పాట అందుకున్నారని విమర్శ

❖మూడు రాజధానుల పిచ్చి సిద్ధాంతంతోనే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని ఎద్దేవా

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా అందుకున్న 'మావిగన్' నినాదంపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం మీద, ప్రజల మీద ద్వేషం పెంచుకున్నందువల్లే మిగతా 2లో

# పేదలకు ఉచిత వైద్యం అందించడం గొప్ప సేవ

## వైద్యుల సేవలు ఆదర్శప్రాయం : నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల వైద్యం, జూలై 01, (సీమకిరణం న్యూస్): పేద రోగులకు ఉచిత వైద్యం అందించడం గొప్ప సేవ అని, అలాంటి సేవలను అందిస్తున్న నంద్యాల వైద్యులు అభినందనీయులని నంద్యాల ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల తొలి ఈఎన్‌టీ వైద్యులు దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ సహకారంతో, తిరుమల పునీత్ ఈఎన్‌టీ & స్కిన్ ఆసుపత్రి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వ పీ-4 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, నంద్యాల వైద్యులు ప్రతి నెలా ఒక రోజు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దివ్యాంగులు, దేశ రక్షణలో సేవలందిస్తున్న త్రివిధ దళాల సిబ్బంది కుటుంబాలకు ఉచిత ఓపీ సేవలు అందించడం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. ఈ సందర్భంగా తిరుమల పునీత్ ఈఎన్‌టీ & స్కిన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి,



ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ విజయబాబు, నంద్యాల మహిళా వైద్యుల

నంద్యాల తిరుమల పునీత్ ఆసుపత్రి ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, వెలాసిటీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి, విశ్వనాథ్ రెడ్డిలకు వైద్యుల దినోత్సవ పురస్కారాలను ఎంపీ చేతుల మీదుగా అందజేశారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యురాలైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్, డాక్టర్ జి. రవికృష్ణ, రోటరీ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి, ఐఎంఏ నంద్యాల అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర



నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని సన్మానం చేస్తున్న వైద్యులు

సంయుక్త కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

### 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ ఈఎన్‌టీ నిపుణుడు డాక్టర్ అనిల్ కుమార్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరిత సుమారు 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సుమారు రూ.1 లక్ష విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే 70 మంది రోగులకు వినికిడి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.

# గూడూరులో ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు









గూడూరు, జూలై 01, (సీమకిరణం న్యూస్): మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ సేవలు, రేషన్ పంపిణీలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కర్నూలు జిల్లా గూడూరులో పర్యటించిన ఆయన ప్రభుత్వ గురుకుల పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు, ప్రభుత్వ చెక్‌డ్యాంల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, వంటశాల, నిల్వ గదులు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని అధికారులను హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం నాణ్యతను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళా సంఘాల పనితీరును మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. రేషన్ దుకాణాల్లో బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా సరుకుల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ చెక్‌డ్యాంల నిర్మాణ పనులను పరిశీలించి పనుల నాణ్యతను కచ్చితంగా పాటించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.

# డోన్ లో రూ.2 కోట్లతో ద్రోణాచార్య నగరవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల








డోన్ టౌన్, జూలై 01,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సుమారు 115 ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ద్రోణాచార్య నగర వనంను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నగర వనాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. నగర వనంలో అత్యాధునిక వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్ మార్గాలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, విశ్రాంతి కోసం సీటింగ్ ఏర్పాట్లు, విస్తృతంగా మొక్కల పెంపకం వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడిపేందుకు ఈ వనం ఉత్తమ ప్రదేశంగా మారుతుందని అన్నారు. ప్రజల సూచనలకు అనుగుణంగా నగర వనంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, త్వరలోనే మినీ డీర్ పార్క్, అదనపు వినోద, పర్యాటక ఆకర్షణలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రతి ఇంటికి ఆరోగ్యం, ప్రతి ప్రాంతానికి పచ్చదనం అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, డోన్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతు న్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదిరులు పాల్గొని నగరవనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# పిల్లల ఆరోగ్య సేవలపై రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆకస్మిక తనిఖీ







## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎన్ ఐ సియు, ఎస్ ఎన్ సియు విభాగాల పరిశీలన

కర్నూలు వైద్యం, జూలై 01, (సీమకిరణం న్యూస్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కమిషన్ సభ్యులు శ్రీనివాస్ మూర్తి, మధుతో కలిసి ఆసుపత్రిలోని నవజాత శిశువుల సంరక్షణ విభాగాలైన ఎన్ ఐ సియు, ఎస్ ఎన్ సియు, లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య పరికరాల పనితీరు, పారిశుధ్య పరిస్థితులు, నవజాత శిశువులకు అందుతున్న అత్యవసర వైద్య



సేవల నాణ్యత, చికిత్సా విధానాలపై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పిల్లల హక్కులకు, వారి ఆరోగ్యానికి ఎలాంటి భంగం కలగకుండా వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, అదనపు డీఎంహెచ్‌వో ఎల్. భాస్కర్, డీసీహెచ్‌ఎస్ డా. జఫ్రుల్లా, హెచ్‌డీఎస్ సభ్యుడు పీ.టి. సాయి ప్రదీప్తో పాటు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పిల్లల ఫీజు రాయితీకి వినతిపత్రం



డోన్ టౌన్, జూలై 01,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని వివిధ ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్ట్ ల పిల్లలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ఫీజులలో 50% రాయితీ ఇవ్వాలని, అలాగే పుస్తకాల్లో కూడా 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ డోన్ అక్రిడేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ **(DAWJU)** తరుపున నారాయణ, చైతన్య, శ్రీ సుధా విద్యా సంస్థలకు, శాంజో మరియు భాష్యం యాజమాన్యంకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు సహకరిస్తామని అన్ని ప్రవేట్ పాఠశాలల సంస్థలు తెలియజేశాయి.

# క్రీడల వైపు యువతి అడుగులు వేయాలి

## : డోన్ డీఎస్పీ శ్రీనివాసులు





డోన్ టౌన్, జూలై 01,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని మిర్చి డాబా వెనుక ఉన్న క్రికెట్ మైదానంలో దొరపల్లె గ్రామానికి చెందిన దివంగత రాచుట్టి నాగమ్మ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను జమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం స్వయంగా బ్యాట్ పట్టి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ బేడ బుడగజంగాల నడిపి జమ్మన్న మరియు దొరపల్లె గ్రామ పెద్దమనుషులు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయ మన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాచుట్టి ఎల్లప్ప, బుజ్జి, ఫోనపు బడి, ఎల్లయ్య, కదిరప్ప, నాగిశెట్టి, సుంకన్న తదితర క్రీడాకారులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 12వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, జూలై 01,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని 12వ వార్డులో ఈరోజు బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. "ప్రతి పెన్షన్ మీ భరోసా -- ప్రతి రూపాయి మీ అండ" అనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నడిరోడ్డుపై పశువుల సంచారం

## వాహనదారులకు తప్పని తిప్పలు




ప్యాపిలి, జూలై 01 (సీమ కిరణం న్యూస్) : పట్టణం లో ప్రధాన రహదారి నడిరోడ్డులో విచ్చలవిడిగా సంచరిస్తున్న ఆవులు, దూడలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రద్దీగా ఉండే రహదారిపై పశువులు గుంపులుగా తిరగడంతో ద్విచక్ర వాహనదారులు, కార్ల డ్రైవర్లు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయంలో పశువులు రోడ్డుపైనే నిలబడడం, నెమ్మదిగా నడవడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై సంచరించే పశువులను నియంత్రించి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# మామిడి తోటలలో కెనోపీ మేనేజ్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యం

## ఉద్యానవన శాఖ అధికారి జి. కళ్యాణి



ప్యాపిలి జూలై 01 (సీమ కిరణం న్యూస్): మామిడి తోటల్లో అధిక దిగుబడి, నాణ్యమైన పండ్ల ఉత్పత్తి కోసం కెనోపీ మేనేజ్‌మెంట్ అత్యంత కీలకమని ఉద్యానవన శాఖ అధికారి జి. కళ్యాణి తెలిపారు. తోటల్లో చెట్ల కొమ్మలను శాస్త్రీయ పద్ధతిలో కత్తిరించి, గాలి మరియు సూర్యరశ్మి అన్ని భాగాలకు సమానంగా చేరేలా నిర్వహించడం వల్ల పూత, కాయల అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు. అధికంగా పెరిగిన, ఎండిపోయిన లేదా ఒకదానికొకటి అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించడం ద్వారా చెట్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు తెగుళ్లు, పురుగుల సమస్యలు కూడా తగ్గుతాయని వివరించారు. కెనోపీ మేనేజ్‌మెంట్ ద్వారా మందుల పిచికారీ సమర్థవంతంగా జరిగి, దిగుబడి మరియు పండ్ల నాణ్యత పెరుగుతుందని తెలిపారు. రైతులు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో తోటలను నిర్వహిస్తే మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని జి. కళ్యాణి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. హేమాద్రి కీటక విభాగం, ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్
# ఇకపై 3 నుంచి 4 రోజుల్లో క్లయిమ్ సెటిల్‌మెంట్..

పీఎఫ్ అనేది ప్రతి ఉద్యోగికి ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఉద్యోగం చేసే సమయంలో నెలవారీ కొంత మొత్తాన్ని దీనిలో జమచేస్తారు. ఉద్యోగ విరమణ అనంతరం పెద్ద మొత్తంలో ఆ ఉద్యోగికి అందజేస్తారు.మరి ఆ ఉద్యోగి కి రిటైర్మెంట్ కు ముందు అనుకోని ఖర్చులు వస్తే పరిస్థితి ఏమిటి, అతడి అవసరం ఎలా తీరుతుంది. దీని కోసమే అత్యవసర సమయంలో పీఎఫ్ నుంచి డబ్బులను విత్ డ్రా చేసుకునే వీలుంది. దాని ప్రకారం ఉద్యోగి తన డబ్బులను విత్ డ్రా చేసుకుని, అత్యవసర ఖర్చులకు వాడుకోవచ్చు.త్వరగా సెటిల్ మెంట్..ఉద్యోగి తన అవసరాలకు అనుగుణంగా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీనికి కొన్ని నిబంధనలు ఉంటాయి.ముందుగా కారణాన్ని వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలి. దీనినే క్లయిమ్ చేయడం అంటారు. ఆ దరఖాస్తును పరిశీలించి, నిబంధనల మేరకు డబ్బులను అతడి బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. ఇదంతా జరగడానికి కొంత సమయం (సుమారు 15 రోజుల నుంచి నెల) పడుతుంది. దానిని ఇప్పుడు వేగవంతం చేసేందుకు ఈపీఎఫ్ ఓ చర్యలు తీసుకుంది. కేవలం మూడు, నాలుగు రోజుల్లోనే సెటిల్ చేయనుంది. దీనిలో భాగంగా ఆటో సెటిల్ మెంట్ అనే విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది.మార్పులు ఇవే..వైద్యం ఖర్చుల కోసం చేసుకున్న క్లయిమ్ (రూల్ 68జే) లపై ఈపీఎఫ్ ఓ కొన్ని మార్పులు చేసింది. ఆ పరిమితిని రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచింది. విద్య, వివాహం (రూల్ 68కే), ఇళ్ల నిర్మాణానికి (రూల్ 68బి) సంబంధించి కూడా రూ.లక్ష పొందే అవకాశం కల్పించింది. ఆటో సెటిల్ మెంట్




విధానంలో వీటిని వేగంగా పొందే అవకాశం ఉంది.ఆటో సెటిల్ మెంట్..ఖాతాల క్లయిమ్ సెటిల్ మెంట్ లను వేగవంతంగా చేసి, వారి అవసరానికి ఉపయోగపడేలా వేగవంతంగా డబ్బులు ఇవ్వడానికి ఈపీఎఫ్ వో తీసుకువచ్చిన విధానమే ఆటో సెటిల్ మెంట్. మనిషి ప్రమేయం లేకుండా ఆటోమేటిక్ గా క్లయిమ్ పరిష్కారమవుతుంది. వైద్యం, ఉన్నత విద్య, విహహం, ఇల్లు కొనుగోలు కోసం ఉపయోగించుకోవచ్చు.పీఎఫ్ నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. చందాదారుడు వ్యక్తిగతంగా లేదా కుటుంబ సభ్యుల వైద్యం కోసం నగదును ఉపసంహరించుకోవచ్చు. నెల, అంతకంటే ఎక్కువ రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా, శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నా విత్ డ్రా చేసుకోవచ్చు. టీబీ, పక్షవాతం, కాన్సర్, గుండె సంబంధిత చికిత్స కోసం ఉపయోగించుకునే అవకాశం ఉంది. అన్ని పత్రాలు అప్ లోడ్ చేసి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఆ ఉద్యోగి ఆరు నెలల బేసిక్ ప్లస్ డీఏ లేదా జమ చేసిన సొమ్ములో ఉద్యోగి వాటా (వడ్డీతో సహా).. రెండింటిలో ఏది తక్కువైతే అంత వరకూ డబ్బులు అందజేస్తారు. దీని కోసం డాక్టర్ సంతకం చేసిన సర్టిపికెట్ తప్పనిసరిగా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.ఉద్యోగి తన, లేదా కుటుంబ సభ్యుల పెళ్లి, పిల్లల చదువు తదితర అవసరాల కోసం పీఎఫ్ ఖాతాను సొమ్మును తీసుకునే వీలుంది. చందదారుడిగా చేరి ఏడేళ్ల పూర్తయిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. అది క్షూడా మూడు సార్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. బ్యాలెన్స్ లో కనీసం 50 శాతం తీసుకోవచ్చు. వివాహం కోసం అయితే డిక్లరేషన్ అందజేయాలి. చదువు కోసం అయితే సంబంధిత సర్టిఫికెట్ ఇవ్వాలి.ఇల్లు లేదా స్థలం కొనుగోలు, ఇంటి నిర్మాణం, మరమ్మతుల కోసం క్షూడా డబ్బులను విత్ డ్రా చేసుకోవచ్చు. చందదారులు చేరి ఐదేళ్లు పూర్తయిన వారికి కేవలం రెండు స్తార్ల మాత్రమే ఈ విధానంలో అవకాశం ఉంటుంది.వేగంగా సెటిల్ మెంట్..ఇలాంటి క్లయిమ్ ల సెటిల్ మెంట్ అత్యంగా వేగంగా జరగనుంది. ఆటో సెటిల్ మెంట్ విధానంలో చాలా సులభంగా ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ విధానంలో మానవ ప్రమేయం ఉండదు. కేవైసీ, బ్యాంక్ లింక్ అన్ని సక్రమంగా ఉంటే కేవలం 3 నుంచి 4 రోజుల్లో డబ్బులు అందుతాయి.


# వణికిస్తున్న బ్లడ్ స్కాండల్ రిపోర్ట్! 30 వేల మందికి ఎయిడ్స్! పూర్తి వివరాలివే!



రక్తం మనిషికి ప్రాణదానం చేస్తుంది. అందుకే సెలబ్రిటీలు మొదలు.. సామాజిక, సేవా, స్వచ్ఛంద సంస్థలు రక్తదాన ప్రాముఖ్యతను వివరిస్తుంటాయి. అయితే రక్తదానం మనిషికి ప్రాణాలు పోయడం ఎంత నిజమో..ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నిండు ప్రాణాలు బలి తీసుకుంటుంది అన్నది కూడా అంతే వాస్తవం. ప్రతి ఏటా కలుషిత రక్తం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు, మరణాలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రపంచ చరిత్రలోనే అత్యధిక మందిని బలితీసుకున్న బ్లడ్ స్కాండల్.. రక్త కుంభకోణం 40 ఏళ్ల క్రితం యూకేలో వెలుగు చూసింది.తాజాగా బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునాక్.. ఈ దారుణానికి సంబంధించిన పూర్తి నివేదికను వెల్లడించడమే కాక.. బాధితుల కుటుంబాలకు క్షమాపణలు తెలియాజేశారు దాంతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా ఈ ఉదంతం చర్చనీయాంశం అవుతోంది. అసలేంటి బ్లడ్ స్కాండల్.. ఇది ఎలా జరిగింది.. ఎందరు చనిపోయారు.. ఈ దారుణంలో బాధితులెందరూ వంటి పూర్తి వివరాలు మీకోసం..30 వేల మందికి ఎయిడ్స్.. 3 వేల మరణాలు..సుమారు 40 ఏళ్ల క్రితం లండన్‌లో ఈ రక్త కుంభకోణం వెలుగు చూసింది. ఈ కలుషిత రక్తం కారణంగా వేల మంది హెచ్ఐవీ, హెపటైటిస్ బాధితులుగా మారారు. ఇన్నాళ్ల తర్వాత ఈ ఘటనకు సంబంధించిన తుది నివేదక వచ్చింది. యూకే చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘటనగా చరిత్రలో నిలిచిన ఈ ఉదంతంపై రిషి సునాక్ ప్రభుత్వం సోమవారం పూర్తి వివరాలు బయటపెట్టింది. నివేదికలో తెలిపిన దాని ప్రకారం.. ఈ కలుషిత రక్తం కారణంగా 30 వేల మంది హెచ్ఐవీ, హెపటైటస్ బారిన పడగా.. సుమారు 3 వేల మంది వరకు మృత్యువాత పడ్డారు.చికిత్స కోసం కలుషిత రక్తం..1970 దశకంలో బ్రిటన్ ప్రభుత్వం.. హీమోఫిలియా వ్యాధిగ్రస్తులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రుల కోసం ప్లాస్మా చికిత్సను అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలో ఫ్యాక్టర్ %ఎ×××% పేరుతో ల్యాబ్‌లో తయారైన కృత్రిమ రక్తాన్ని వినియోగించారు. దీన్ని బ్రిటన్ నేషనల్ హెల్త్ సర్వీస్.. అమెరికా నుంచి దిగుమతి చేసుకుంది. చికిత్సలో భాగంగా వేలాది మంది బాధితులకు ఈ రక్తాన్ని వినియోగించారు. అయితే 1970–90ల మధ్య ప్లాస్మా చికిత్స తీసుకున్న చాలా మందిలో.. సైడ్ ఎఫెక్ట్స్ కనిపించడం మొదలైంది. ముందుగా లివర్ ఇనఫెక్షన్‌కు గురై.. అది కాస్త క్రమంగా హెచ్ఐవీ, హెపటైటిస్–సీ వంటి ప్రాణాంత వ్యాధులకు దారి తీసినట్టు నిర్ధారించారు.ఈ బాధితుల సంఖ్య 30 వేలకు పైగా ఉండగా.. వీరిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఇక ఇలా ఇన్‌ఫెక్షన్‌కు గురైన వారిలో సుమారు 3 వేల మంది చనిపోయినట్లు.. నివేదికల్లో వెల్లడయ్యింది. ఇక కొన్ని సందర్భాల్లో హీమోఫీలియాతో బాధపడుతున్న పిల్లలను పరిశోధన వస్తువులుగా భావించారని.. తర్వాత కాలంలో వీరిలో చాలా మందికి హెచ్ఐవీ, హెపటైటిస్ సోకి చనిపోయారని నివేదిక స్పష్టం చేసింది. ఇక ఈ చికిత్స కోసం.. ఖైదీలు, డ్రగ్స్ బానిసల వంటి ప్రమాదకర దాతల నుంచి స్వీకరించిన రక్తం నుంచి సేకరించిన ప్లాస్మాను వినియోగించినట్లు తెలిసింది.ఎంత నష్టపరిహారం అయినా చెల్లిస్తాం: రిషి సునాక్ఇలా స్వీకరించిన కలుషిత రక్తాన్ని.. ప్రసవం, సర్జరీలు, ప్రమాదాల బారినపడిన రోగుల చికిత్సలో వినియోగించారని.. ఫలితంగా వేల మంది ఎయిడ్స్, హెపటైటిస్ బారిన పడినట్లు తేలింది. ఆ తర్వాత కాలంలో ఈ దారుణం వెలుగు చూడటంతో.. యూకే ప్రభుత్వం దీనిపై పూర్తి స్థాయిలో విచారించేందుకు ఓ కమిటీని నియమించింది. ఇక తాజాగా న్యాయమూర్తి బ్రియాన్ లాంగ్‌స్టాప్ నేతృత్వంలోని కమిటీ.. 2500 పేజీల నివేదికను సమర్పించింది. అయితే ఇది పూర్తి స్థాయి నివేదిక కాదని.. లాంగ్‌స్టాఫ్ తెలిపారు. ఇక 1980 ప్రాంతంలో రక్తం ద్వారా ఎయిడ్స్ సంక్రమించవచ్చని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అయినా సరే.. ప్రభుత్వాలు, ఆరోగ్య నిపుణులు ఈ కలుషిత రక్తం కుంభకోణాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఎయిడ్స్ వ్యాప్తి ప్రమాదాలను నివారించడంలో వారు విఫలం అయ్యారు.ఇక తాజాగా అందిన నివేదికపై రిషి సునాక్ మాట్లాడుతూ.. "బ్లడ్ స్కాండల్‌లో వేలాది మంది బాధితులుగా మారిన దశాబ్దాల నాటి ఈ ఘటనను ఇన్నాళ్లు దాచి పెట్టినందుకు క్షమాపణలు కోరుతున్నాను. ఈ భయంకరమైన అన్యాయానికి నేను మనస్ఫూర్తిగా, నిర్ద్వంద్వంగా క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. బాధిత కుటుంబాలకు ఎంత నష్టపరిహారం అయిన చెల్లించేందుకు మేం సిద్ధం" అన్నారు.

# చైనా ఆక్రమిస్తే.. కిల్ స్విచ్ ఆన్
# అవుతుంది సెమీకండెక్టర్ తయారీ సంస్థల ప్లాన్..!

ఇంటర్నెట్‌డెస్క్: తైవాన్‌ను బలప్రయోగం ద్వారా దక్కించుకొని.. చిప్ పరిశ్రమను ఏలాలన్న చైనా (%జష్ట్రఱఅఖ%) కలను భగ్నం చేసేందుకు టెక్ కంపెనీలు ప్లాన్ చేశాయి.ఒకవేళ బీజింగ్ తన సైనిక బలంతో దురాక్రమణ చేస్తే.. ప్రపంచంలోనే అత్యాధునిక చిప్ తయారీ యంత్రాలు డిజేబులైపోయేలా ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వంలోని ఇద్దరు అధికారులు చెప్పినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది.కొన్నాళ్ల క్రితం అమెరికా ప్రభుత్వం డచ్, తైవాన్ టెక్ సంస్థలతో సమావేశమైంది. ఒకవేళ తైవాన్‌పై చైనా ఆక్రమణ చేపడితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి డచ్‌కు చెందిన ఏఎస్ఎంఎల్ అధికారులు సమాధానమిస్తూ.. మా ప్రభుత్వం ఎప్పుడైతే ఈ ముప్పుపై మమ్మల్ని సంప్రదిస్తుందో.. తక్షణమే ఆ యంత్రాలను రిమోట్ విధానంలో డిజేబుల్ చేసేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటికే నెదర్లాండ్స్ ప్రభుత్వం ఈ దిశగా కొంత కసరత్తు కూడా చేసినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడేందుకు ఏఎస్ఎంఎల్, టీఎస్ఎంసీ, డచ్ వాణిజ్య మంత్రిత్వశాఖ, శ్వేతసౌధం ప్రతినిధి ఇష్టపడలేదు.ప్రపంచంలో చిప్‌ల తయారీకి వాడే ఏఎస్ఎంఎల్‌కు చెందిన ఎక్స్‌ట్రీమ్ అల్ట్రావైలెట్ మిషిన్లను ఈయూవీలుగా పేర్కొంటారు. దాదాపు 200 మిలియన్ డాలర్ల ఖరీదుతో.. ఒక బస్సు సైజులో ఉండే ఈ యంత్రాలకు తరచూ సర్వీసింగ్‌లు, అప్‌డేట్లు తయారీ కంపెనీ నుంచి వెళుతుండాలి. ఇలాంటి సందర్భాల్లో కంపెనీ దానిని రిమోట్ స్విచ్ సాయంతో నిలిపివేసే అవకాశం ఉంది.ఇప్పటికే అమెరికా కోరిక మేరకు చైనాకు అత్యాధునిక చిప్ తయారీ యంత్రాలు ఇవ్వకూడదని ఏఎస్ఎంఎల్ నిర్ణయించింది. వాషింగ్టన్ ఒత్తిడి మేరకు డచ్ ప్రభుత్వం ఈ ఏడాదే నిర్ణయం తీసుకొంది. దీంతోపాటు ఇప్పటికే స్వీకరించిన ఆర్డర్లలో కూడా కోత విధించింది. ఈ నిర్ణయంతో దాదాపు 15 శాతం విక్రయాలు తగ్గే అవకాశం ఉందని ఆ కంపెనీ అంచనా వేసుకొంది.ఏఎస్ఎంఎల్ యంత్రాలకు తరచూ స్పేర్‌పార్టులు మారుస్తూ, మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన దుస్తులు, పరికరాలు వినియోగించాలి. ఇవి కూడా హాలెండ్ నుంచే రావాల్సి ఉంటుంది. చైనా ఆక్రమణ వేళ ఇటువంటి సేవలు కూడా నిలిచిపోయే అవకాశం ఉంది.మరోవైపు చైనా గతేడాది అమెరికాకు భారీగానే షాకిచ్చింది. యాపిల్ ఫోన్లలో వినియోగించే అత్యాధునిక చిప్స్‌ను పాత మోడల్ ఏఎస్ఎంఎల్ యంత్రాలు, అమెరికా నుంచి దిగుమతి చేసుకొన్న కొన్ని టూల్స్ వాడి తయారుచేసింది. ఇక హువావే నేతృత్వంలో ఆ దేశం చిప్స్ తయారీలో స్వయంసమృద్ధి సాధించడంపై దృష్టిపెట్టింది. ఈ దిశగా



ముందడుగు కూడా వేసింది.గతేడాది సెప్టెంబర్‌లో టీఎస్ఎంసీ అధిపతి మార్క్ ల్యూ మాట్లాడుతూ కంపెనీ చిప్ మేకింగ్ యంత్రాలు పనిచేయకుండా చేసేందుకు ఒక మార్గాన్ని సిద్ధం చేశామన్నారు. టీఎస్ఎంసీని ఎవరూ బలవంతంగా నియంత్రించలేరని వ్యాఖ్యానించడం అమెరికా ప్లాన్‌కు అడ్డం పడుతోంది.గతేడాది చైనాకు చిప్ తయారీ యంత్రాల ఎగుమతి ఆపేస్తున్నట్లు డచ్ ప్రకటించింది. జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఆ ప్రభుత్వం వెల్లడించింది. వీటిల్లో అత్యంత కీలకమైన ఏఎస్ఎంఎల్ సంస్థ అభివృద్ధి చేసిన చిప్ టెక్నాలజీ కూడా ఉంది. ప్రపంచ చిప్స్ తయారీ విభాగంలో ఏఎస్ఎంఎల్ ముఖ్యమైన సంస్థ. దీంతో ఫోన్ల నుంచి ఆయుధాల వరకు ఉపయోగించే సెమీకండక్టర్ల తయారీలో ముఖ్యమైన దశలపై దీని ప్రభావం తీవ్రంగాఉంది.

# అసలు రేవ్ పార్టీ అంటే ఏంటి.. రేవ్ పార్టీలో ఏం చేస్తారు..



గత రెండు రోజులుగా రేవ్ పార్టీ(గురించి అటు మెయిన్ మీడియా, ఇటు సోషల్ మీడియాలో వార్తల గలగలలు వినిపిస్తూనే ఉన్నాయి. ఒక్క నగరాలే అని కాదు పట్టణాల్లో కూడా ఈ కల్చర్ విస్తరించింది.అసలు ఈ రేవ్ పార్టీ అంటే ఏంటి? రేవ్‌పార్టీలో ఏమేమి ఉంటాయి.. ఇందులో ఏం చేస్తారు? ఎందుకు పోలీసులు పట్టుకుంటారు? ఇలాంటి విషయాలపై నెటిజన్లకు ఆసక్తి నెలకొంది. అయితే రేవ్ పార్టీ కల్చర్ 1950ల్లో ఇంగ్లండ్‌లోప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. అయితే మొదట్లో ఈ పార్టీల్లో మ్యూజిక్, డ్యాన్స్, మద్యం తాగుతూ ఎంజాయ్ చేసేవారు. లండన్‌లో ఇటువంటి ఉద్వేగభరితమైన పార్టీలను 'రేవ్ పార్టీలు' అని పిలుస్తారు. ఆ తర్వాత ఈ పార్టీ కల్చర్ ఖండాంతరాలు విస్తరిస్తూ రూపాంతరం చెందింది. ఏదైనా క్లోజుడ్ ప్రదేశంలో, పెద్ద హాల్‌లో చెవులు పగిలిపోయే మ్యాజిక్ పెట్టుకుని మంద్యం సేవిస్తూ పార్టీ చేసుకునే వారు. డ్యాన్స్ పార్టీ(%ఖుఅఎవ%) కాస్తా రేవ్ పార్టీగా మారి పోయింది. మన దేశంలో మాదక ద్రవ్యాల నిరోధక(ఎన్‌డీపీఎస్) చట్టం ప్రకారం గంజాయికి కొకైన్ ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ మొదలైన మత్తుపదార్థాలు , మాదకద్రవ్యాల వాడకం నిషేధం.మన దేశంలో గోవా నుంచి ప్రారంభమైంది. ముంబై, పుణె, బెంగళూరు, కోల్‌కతా, ఢిల్లీ–ఎన్‌సిఆర్ నగరాల్లో ఈ పార్టీ కల్చర్ వచ్చింది. ఈ సంస్కృతి హైదరాబాద్ నగరంలో కూడా విస్తరించింది. గత కొన్ని సంవత్సరాలుగా హిమాచల్ లోని కులు లోయ, బెంగుళూరు, పూణే, ముంబై వంటి అనేక నగరాలు వీటికి హాట్‌స్పాట్‌లుగా నిలిచాయి. ఎలక్ట్రానిక్ డ్యాన్స్ మ్యూజిక్ ఈవెంట్స్ అని కూడా పిలిచే రేవ్ పార్టీలు పలు రకాలుగా ఉంటాయి. సాధారణంగా రేవ్ పార్టీలు చాలా ఖరీదుతో కూడుకున్నవి. ఈ పార్టీల్లో గోప్యత కూడా ముఖ్యమైనదిగా భావిస్తారు. అందుకే పెద్ద తలకాయలు, సెలబ్రిటీలు, సినీతారలు ఎంజాయ్‌మెంట్ కోసం ఇక్కడికి వస్తుంటారు. డ్యాన్స్, ఫన్, ఫుడ్, మద్యంతోపాటు, డ్రగ్స్‌కూడా లభ్యమవుతాయి. ఫుడ్, ఆల్కహాల్, సిగరెట్లు కాకుండా, కొకైన్, హషిష్, చరాస్, ఎల్ఎస్‌డి, మెఫెడ్రోన్ తదితర డ్రగ్స్ కూడా దొరుకుతాయని చెప్తారు. కొన్ని రేవ్ పార్టీలలో లైంగిక కార్యకలాపాల కోసం ప్రత్యేక గదులు కూడా ఉంటాయట అందుకే సెక్యూరిటీ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకుంటారని చెప్తారు.క్రమక్రమంగా ఈ రేవ్ పార్టీ కల్చర్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వేదికైంది. మద్యంతో పాటు అమ్మాయిల న్యూడ్ డ్యాన్స్ చేయించడం, యాంఫేటమిన్, ఎల్ఎస్‌డీ, కెటామైన్, మెథాంఫేటమిన్ , కొకైన్ , గంజాయి లాంటి మాదకద్రవ్యాల వాడకం స్టార్ట్ చేశారు. ఇలాంటి చట్టవ్యతిరేక రేవ్ పార్టీలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ పార్టీలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకుని, నిర్వహకులను అరెస్ట్ చేస్తారు. ఇవి చట్టవ్యతిరేక పార్టీలు అని తెలిసినా ఈ పార్టీలో సెలెబ్రిటీలు పాల్గొనడం గమనార్హం

## కర్నూలు మెడికల్ కళాశాలకు
## వినోద్ తావ్డే వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు

వైద్యులు, అధ్యాపకుల సేవలు దేశానికి అమూల్యమని ప్రశంస









కర్నూలు వైద్యం, జూలై 01, (సీమకిరణం న్యూస్): జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వినోద్ తావ్డే కర్నూలు మెడికల్ కళాశాలకు ప్రత్యేక అభినందనల లేఖను పంపించారు.దేశ ఆరోగ్య సంరక్షణలో సేవలందిస్తున్న వైద్యులతో పాటు భావి వైద్యులను తీర్చిదిద్దుతున్న వైద్య కళాశాలలు, అధ్యాపకుల సేవలు కూడా అత్యంత గొప్పవని ఆయన లేఖలో పేర్కొన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, తదుపరి తరం వైద్యులను తీర్చిదిద్దే ద్వంద్వ బాధ్యతను కర్నూలు మెడికల్ కళాశాల సమర్థవంతంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించిన "స్వస్థ భారత్" నిర్మాణంలో వైద్యులు, వైద్య విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కర్నూలు మెడికల్ కళాశాల నుంచి పట్టభద్రులై వెలువడే ప్రతి వైద్యుడు దేశ ఆరోగ్యాభివృద్ధికి ప్రతీకగా నిలుస్తున్నారని తన సందేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్యులు, వైద్య విద్యార్థులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని సంవత్సరాలు అంకితభావంతో దేశ ప్రజలకు సేవలందించాలని వినోద్ తావ్డే ఆకాంక్షించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్‌కు
# అధ్యక్షుడిగా కేవీ సుబ్బారెడ్డి ఎన్నిక



కర్నూలు ప్రతినిధి, జూలై 01,(సీమకిరణం న్యూస్): అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ నూతన అధ్యక్షుడిగా కేవీ సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి కర్నూలులోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కేవీ సుబ్బారెడ్డిని అధ్యక్షుడిగా, కే. సుమన్ కుమార్ను కార్యదర్శిగా, ఎన్. యోగేష్ను కోశాధికారిగా (ట్రెజరర్) ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, విద్య, వైద్యం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# రోజంతా ఒడిదుడుకుల్లోనే..
# స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్!

అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, ఎన్నికల నేపథ్యంలో దేశీయ సూచీలు రోజంతా ఒడిదుడుకుల్లోనే కదలాడాయి. లాభనష్టాలు దోబూచులాడాయి. ఈ వారంలో ట్రేడింగ్‌కు తొలి రోజు అయిన ఈ రోజు (మంగళవారం) సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోయింది.అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, ఎన్నికల నేపథ్యంలో దేశీయ సూచీలు రోజంతా ఒడిదుడుకుల్లోనే కదలాడాయి. లాభనష్టాలు దోబూచులాడాయి. ఈ వారంలో ట్రేడింగ్‌కు తొలి రోజు అయిన ఈ రోజు (మంగళవారం) సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోయింది.

# మేడిగడ్డపై కేసీఆర్ మాటే నిజం..
# అన్నదాతల ఆగ్రహంతో దిగొచ్చిన ప్రభుత్వం

బరాజ్ కుంగుబాటుపై ఇన్నాళ్లూ రాద్ధాంతంరిపేర్లు, ఎత్తిపోతలు వదిలి రాజకీయంఎన్నికల్లో లబ్ధికోసం కేసీఆర్‌పై బద్నాంతీరా నీళ్లందక లక్షలాది ఎకరాల్లో పంటనష్టంరైతుల కోపాగ్నికి జడిసి మరమ్మతులకు నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ సర్కార్ 'అనుభవమైతేగాని ఏదీ తెలిసి రాదు'. ఇలానే ఇప్పుడు రైతుల కోపాగ్ని తాకితేగాని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కారుకు తత్వం బోధపడలేదు. నిన్నటిదాకా ప్రాజెక్టే నిరర్థకం, నిష్ప్రయోజనమని మాట్లాడిన నోటితోనే ఇప్పుడు మరమ్మతులు చేసి నీటిని ఎత్తిపోస్తామని సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రకటించింది. ప్రాజెక్టును బంధు పెట్టడం వల్ల జరిగిన నష్టమేమిటో బోధపడడంతో దిద్దుబాటుచర్యలు చేపట్టింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పినా పెడచెవిన పెట్టి, పిల్లర్ల కుంగుబాటుపై రాద్ధాంతం చేసి.. లక్షలాది ఎకరాలను ఎండబెట్టి చివరికి రైతుల ఆగ్రహాన్ని చవిచూశాక ఇప్పుడు తప్పు తెలుసుకున్నది. ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బరాజ్‌ల మరమ్మతులకు సంసిద్ధత తెలిపింది.ఇన్నాళ్లూ తప్పుడు ప్రచారంకాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్‌లోని 20పిల్లర్ కుంగుబాటునకు గురైన విషయం తెలిసిందే. ఆ ఒక్క సాంకేతిక లోపాన్ని సాకుగా చూపి మొత్తం ప్రాజెక్టే నిష్ప్రయోజనమనే తప్పుడు ప్రచారానికి కాంగ్రెస్ పూనుకున్నది. ఇదే ఎన్నికల ప్రచార అస్త్రంగా చేసుకొని రాజకీయ లబ్ధికోసం అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కూడా కూలిపోతాయంటూ విషం చిమ్మింది. అధికారంలోకి వచ్చాక బరాజ్‌ల మరమ్మతులు మాని, రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలి, కేవలం రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేసుకున్నది. ప్రాజెక్టు పేరిట కేసీఆర్‌ను బద్నాం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నది. మంత్రులు, ముఖ్యమంత్రి స్వయంగా బరాజ్‌లను సందర్శించి మరీ అవి నిష్ప్రయోజనం, నిరర్థకం, వృథా అంటూ కొండెక్కి కూశారు. అసెంబ్లీ వేదికగా అబద్ధపు ప్రచారం చేశారు. నీటి ఎత్తిపోతలు ఆపేసి, అప్పటికే బరాజ్‌లలో నిల్వ ఉన్న నీటిని సైతం దిగువకు వృథాగా వదిలేశారు. దీంతో యాసంగిలో ప్రాజెక్టు పరిధిలోని లక్షలాది ఎకరాలు సాగునీరందక ఎండిపోయాయి. పదేళ్లలో ఎన్నడూ లేనంతగా భూగర్భజలాలు పడిపోయాయి. ఫలితంగా రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వచ్చింది.కేసీఆర్ చెప్పినా పెడచెవిన..మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించవచ్చని, అది పెద్ద సమస్య కాదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, రాష్ట్ర ఇంజినీరింగ్ నిపుణులు సైతం మొదటినుంచీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెబుతూ వస్తున్నారు. మేడిగడ్డ బరాజ్ ఎగువన చిన్నపాటి అడ్డుకట్ట వేస్తే నీటిని లిఫ్ట్ చేసుకునే వెసులుబాటు ఉంటుందని నొక్కి చెప్పారు. అయి నా కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. రైతుల్లో అసహనం, ఆగ్రహం పెరిగాక ఇప్పు డు ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదికను ముందుపెడుతూ బరాజ్‌లను మరమ్మత్తులు చేయించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. వచ్చే వానకాలంలో నీటిని లిఫ్ట్ చేసే అంశాలపైనా దృష్టి పెట్టినట్టు స్పష్టం చేసింది. ఇదేదో యాసంగిలోనే చేసి ఉంటే లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోకపోయేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే యూరప్ మార్కెట్లు కూడా నష్టాలతోనే ఈ రోజును ప్రారంభించాయి.ఛానల్ ఫాలో అవ్వండిగత వారం ముగింపు (74,005)తో పోల్చితే దాదాపు 150 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అనిశ్చితిలోనే కదలాడింది. మంగళవారం 73,762–74,189 శ్రేణి మధ్యనే కదలాడింది. చివరకు 52 పాయింట్ల నష్టంతో 73,953 వద్ద రోజును ముగించింది. నిఫ్టీ మాత్రం స్వల్ప లాభంతో ముగిసింది. 27 పాయింట్ల లాభంతో 22,529 వద్ద రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 151 పాయింట్లు నష్టపోయింది. మిడ్ క్యాప్ ఇండెక్స్ 199 పాయింట్లు ఆర్జించింది.బాలకృష్ణ ఇండస్ట్రీస్, వేదాంత, ఆదిత్యా బిర్లా ఫ్యాషన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ తదితర షేర్లు లాభపడ్డాయి. సిటీ యూనియన్ బ్యాంక్, ఆస్ట్రాల్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, కమిన్స్ నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 82.30 వద్ద ట్రేడ్ అవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం విజయతీరాలకు చేర్చే అవకాశాలున్నాయని ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ అన్నారు.2019లో బీజేపీ సాధించిన 303 సీట్లకు దగ్గరగా కానీ, దానిని స్వల్పంగా అధిగమించే అవకాశాలు కానీ ఈసారి (2024) ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com